క్లుప్తంగా

నవోదయకు విద్యార్థి ఎంపిక


వీధి ప్రశాంత్

గణపవరం: గత ఏప్రిల్‌లో నిర్వహించిన జవహర్ నవోదయ పాఠశాల ప్రవేశ పరీక్షలో గణపవరం మండలం ముప్పర్తిపాడు మండల పరిషత్ పాఠశాలకు చెందిన వీధి ప్రశాంత్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థిని సర్పంచ్ కర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ అల్లూరి బదరీనారాయణ, ఎంఈవో గొర్రెల బాలయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ


బొమ్మిడిలో జగనన్న విద్యాకానుక పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉంగుటూరు : బొమ్మిడి నంబర్-2 పాఠశాలలో గురువారం జగనన్న విద్యాకానుక కిట్లను వైఎస్సార్ సీపీ నాయకులు పంపిణీ చేశారు. పాఠశాల కమిటీ చైర్మన్ తాటిపాక వీరరాఘవులు, ప్రధానోపాధ్యాయులు డాకి జోగినాయుడు, వైఎస్సార్ సీపీ నాయకులు మద్దాల త్రిమూర్తులు, అంగన్‌వాడీ టీచర్ అద్దంకి వరలక్ష్మి ఉపాధ్యాయులు కాటి రామచంద్రరావు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోతురాజు సేవలు ఆదర్శనీయం

దెందులూరు: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలతో పాటు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో రజక సంఘం సమస్యల పరిష్కారం, మౌలిక వసతులు, రజక చెరువులపై హక్కుల సాధనలో విశిష్ట సేవలందించిన రజక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యండమూరి పోతురాజు ఆకస్మిక మరణం బాధాకరమని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు చిలకలపల్లి కట్లయ్య అన్నారు. గురువారం సత్యనారాయణపురం గ్రామంలో మృతి చెందిన పోతురాజు భౌతిక కాయంపై కట్లయ్యతో పాటు రాష్ట్రం నుంచి పలు జిల్లాలు, ఉభయగోదావరి జిల్లాలో అనేక మండలాల్లో రజక సంఘం నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ యన చేసిన సేవలను కొనియాడి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.



విద్యార్థుల భవిష్యత్ కోసమే తపన

ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి


10వ తరగతిలో నియోజకవర్గంలో టాపర్‌గా నిలిచిన గాయత్రిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదవేగి : విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరితపిస్తున్నారని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గురువారం మండలంలోని కూచింపూడి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఘంటాపద్మశ్రీ తో కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ యాజమాన్య సంస్థల్లో చదివి దెందులూరు నియోజకవర్గ స్థాయిలో టాపర్స్ గా నిలిచిన పసుపులేటి గాయత్రి, దిమ్మిటి భానుస్వర్ణ, సింహం జస్వంత్ ముగ్గురు పదో తరగతి విద్యార్థులను, ఇంటర్మీడియట్‌లో అకన సుబ్రహ్మణ్యం, లక్కపాము కమలాకర్, పైడి గుణరాధిక, బుడిపూడి చిరంజీవి నలుగురు విద్యార్థులను 'జగనన్న ఆణిముత్యాలు' అవార్డులతో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి సత్కరించారు. వీరితోపాటు కూచింపూడి పాఠశాలలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన దిమ్మిటి భానుస్వర్ణ, కటకం జాహ్నవి, జమ్మి నవ్యశ్రీ, కలతోటి జాన్‌రాబిన్‌సన్‌లను ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి గారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ, ఎక్కడా అమలు కానీ పథకాలు అందిస్తూ రూ.60,329 కోట్ల నిధులు అందించి రాష్ట్రంలో విద్యా వ్యవస్థను సమూలంగా మార్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, పెదవేగి సొసైటీ అధ్యక్షులు పెనుమాక వెంకట సుబ్బారావు, సర్పంచ్ సాంగ ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు కాలి చినబుజ్జి, డీవైఈఓ బి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ఆపదలో ఉన్న ప్రతీ ఒక్కరిని ఆదుకుని అండగా నిలుస్తానని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి గ్రామంలో గురువారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో అలుగుల మరియదాసుకు చెందిన తాటాకుల ఇల్లు పూర్తిగా కాలిపోయింది. విద్యుదాఘాతంతో ఈ ప్రమాదం సంభవించిందని స్థానికులు తెలిపారు. ప్రమాదం సమయంలో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, స్థానిక తహశీల్దార్ ఎన్ నాగరాజు, వైసీపీ నాయకులు తాతా సత్యనారాయణ, పెదవేగి ఎస్సై లక్ష్మణ్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగితెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి తక్షణ సహాయం క్రింద రూ.10,000 వేల నగదు, 25 కేజీల బియ్యం, 5 కేజీల కంది పప్పు, 2 కేజీల పంచదార అందజేశారు.

నకిలీ పట్టాలపై ఫిర్యాదు

దెందులూరు: పోతునూరు గ్రామంలో నకిలీ పట్టాలు, నకిలీ రసీదులపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, స్పందనలో ఆధారాలతో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోలేదని పోతునూరు గ్రామానికి చెందిన వేగి వీర బాపూజీ తదితరులు దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడుతూ 15 ఏళ్లక్రిందట పనిచేసిన తహసీల్దార్ సంతకంతో నకిలీ పట్టాను రెవెన్యూ అధికారులు ఇచ్చారని, ఆ పట్టాకు సంబంధించి అన్ని ఆధారాలు ఇచ్చినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యంగా ఉందని వివరించారు. వెంటనే పోతునూరు గ్రామస్తులు ఇచ్చిన వినతిపత్రాన్ని తీసుకుని తదుపరి చర్యలు నిమిత్తం జిల్లా అధికారులకు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సిఫార్సు చేశారు.

వలంటీర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

భీమడోలు : మండలంలో ఖాళీగా ఉన్న ఆరు గ్రామ వలంటీర్ల పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఈనెల 23వ తేదీ నుంచి జూలై 2వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో సీహెచ్ పద్మావతి దేవి తెలిపారు. అంబర్‌పేటలో ఖాళీగా ఉన్న రెండు పోస్టులకు గాను బీసీఏ , బీసీ బీ మహిళలకు, భీమడోలులో ఒక పోస్టును ఎస్టీ జనరల్, సూరప్పగూడెంలో ఒక పోస్టును బీసీఏ మహిళకు, పోలసానిపల్లిలోని ఖాళీగా ఉన్న రెండు పోస్టులను ఓసీ జనరల్‌కు కేటాయించామన్నారు. అభ్యర్థులు పదో తరగతి పాసై, 18 నుంచి 35 ఏళ్ల లోపు వారై ఉండాలని, జూలై 4న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు.

ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం


వీరంపాలెంలో ప్రజలకు ప్రభుత్వ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : సంక్షేమ పథకాల అమలులో చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలు లిఖించామని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ప్రజలను కోరారు. మండలంఓలని లక్ష్మీపురం పంచాయతీ వీరంపాలెం గ్రామంలో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం గురువారం కోలాహలంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి, చేస్తున్న అభివృద్ధి గురించి వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలు అందని వారు ఉంటే, వారి వివరాలు సేకరించి పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, వలంటీర్లకు సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ప్రతీ మాట నిలబెట్టుకుని అమలు చేశామని, ప్రజలు కూడా ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, ఎంపీపీ తాతా రమ్య, బీసీ నాయకులు ఘంటా ప్రసాదరావు, ఎంపీటీసీ మేకా గంగాధరరావు, జిల్లా వ్యవసాయశాఖ సలహా మండలి సభ్యురాలు చోడిశెట్టి ప్రభావతి, మేకా వసంత్, చోడిశెట్టి వెంకటేశ్వరరావు, బెజవాడ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ సాంగ సోమేశ్వరరావు, మాజి ఉపసర్పంచ్ తాళం వెంకటేశ్వరరావు, సుబాని, మస్తాన్, కాసిం, మోతీ, జగదీష్, పరసా వరలక్ష్మీ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై అలసత్వం వహిస్తే సహించం

గడపగడపకు మన ప్రభుత్వంలో వచ్చిన వినతులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి చెప్పారు. గురువారం పెదవేగి ఎండీఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో, ప్రజాప్రతినిధులతో సమావేశమై 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా వచ్చిన సమస్యల పరిష్కారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో అలసత్వం చూపకూడదని, వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎంపీపీ తాతా రమ్య, తహసీల్దార్ ఎన్. నాగరాజు, ఎంపీడీఓ జి.రాజ్‌మనోజ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమడోలు : సూరప్పగూడెం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని కొత్త 33 కేవీ లైన్ నిర్మాణ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని జిల్లా ఆపరేషన్స్ ఈఈ టి.శశిధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త లైన్ ఏర్పాటులో భాగంగా భీమడోలు జంక్షన్ నుంచి సూరప్పగూడెం వరకు విద్యుత్ లైన్ పనులు జరుగుతాయన్నారు. భీమడోలు, పోలసానిపల్లి గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఉంగుటూరులో..

ఉంగుటూరు : పెదతాడేపల్లి 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో నిర్వహణ, మరమ్మతుల నిమిత్తం సింగరాజుపాలెం, జగన్నపేట, నారాయణపురం ఫీడర్లలో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ డీఈ ఎస్.వెంకట్ తెలిపారు. ఈ కారణంగా పెదతాడేపల్లి, తాడేపల్లిగూడెం, కుంచనపల్లి, నీలాద్రిపురం, సిలికా సిరమిక్, హబ్‌కాలనీ, యర్రమళ్ల, ఫీడర్లుకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడుతుందని తెలిపారు.

సంక్షేమ పథకాలు చేరువ చేసేందుకే జగనన్న సురక్ష


సత్యవోలులో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా తీసుకువెళ్లడానికి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ పిలుపు నిచ్చారు. పెదపాడు మండలంలోని సత్యవోలు గ్రామంలో జగనన్న సురక్ష పథకంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది, గృహసారథులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆ సచివాలయ పరిధిలోని ప్రతీ ఇంటిని సందర్శించాల్సి ఉంటుందన్నారు. వారి ఇంట్లో ఏమైన సమస్యలుంటే వాటిని నమోదు చేసుకుని అక్కడికక్కడే పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు డీపీఓ విజయలక్ష్మి, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఎంపీడీఓ ఎస్.నిర్మల జ్యోతి, తహసీల్దార్ ఆర్.విజయకుమార్ రాజు, సాంగల ఉమామహేశ్వరరావు పెంకి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దెందులూరులో..


దెందులూరు: గ్రామగ్రామాన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ఇప్పటి వరకు అందని వారు అర్హులై ఉంటే అటువంటి ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధి వారికి చేకూర్చటమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని దెందులూరు మండల ప్రత్యేకాధికారి, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఎస్ఎస్‌కృపావరం అన్నారు. గురువారం దెందులూరు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మండలంలోని వీఆర్‌ఓలు, గ్రామ కార్యదర్శులకు ఒక రోజు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృపావరం మాటాడుతూ జూలై 3 నుంచి 30 రోజుల పాటు మండలంలో ప్రతి గ్రామ సచివాలయానికి అధికారులు వస్తారన్నారు. తహసీల్దార్ ఆధ్వర్యంలో ఒక టీమ్, ఎంపీడీఓ ఆధ్వర్యంలో మరో టీమ్ అధికారులు సచివాలయానికి వస్తారన్నారు. సమావేశంలో ఎంపీడీఓ ఏబీపీవీ లక్ష్మి, తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య, మండల అధికారులు వేణుగోపాల్, చౌదరి, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ


పిప్పర హైస్కూల్‌లో విద్యార్థులకు కళ్లజోళ్లు అందచేస్తున్న వైద్యసిబ్బంది

గణపవరం: వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమంలో విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కళ్లజోళ్లు, మందులు అందచేస్తున్నట్లు పిప్పర పీహెచ్‌సీ వైద్యాధికారిణి కె.ప్రియాంక అన్నారు. గురువారం పీహెచ్‌సీ పరిధిలోని పిప్పర, కాశిపాడు, కేశవరం, డి.కుముదవల్లి తదితర ఉన్నత పాఠశాలల్లో కళ్లజోళ్లు అవసరమైన విద్యార్థినీ విద్యార్థులకు కళ్లజోళ్లు అందచేశారు. గత నెలలో వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమంలో విద్యార్థులకు ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహించి, దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించారు. వీరందరికీ కళ్లజోళ్లు అందచేస్తున్నట్లు వైద్యాధికారి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కంటి ఆరోగ్యానికి పలు సూచనలు చేశారు. ఎక్కువగా ఆకు కూరలు తినాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో-2 గొర్రెల బాలయ్య, ఆరోగ్య సహాయకుడు నామాలరాజు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పశు బీమా రైతులకు వరం


వైఎస్సార్ పశు బీమా పథకం గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న జిల్లా జేడీ జి.నెహ్రూబాబు

భీమడోలు : వైఎస్సార్ పశు బీమా పథకం పాడి రైతులు, గొర్రెలు, మేకల పెంపకదారులకు వరమని జిల్లా పశుసంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ జి.నెహ్రూబాబు అన్నారు. భీమడోలు వెలుగు కార్యాలయంలో గురువారం భీమడోలు, ద్వారకాతిరుమల, ఉంగుటూరు మండలాల పశువైద్యులు, అధికారులు, సంవర్థక శాఖ సిబ్బంది పశు బీమా పథకంపై అవగాహన సదస్సును నిర్వహించారు. వైఎస్సార్ పశు బీమా పథకం గోడ పత్రికలను నెహ్రూబాబు ఆవిష్కరించారు. ఈ సదస్సుకు భీమడోలు ఏఈ ఇ.సాయిరమేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా జేడీ నెహ్రూబాబు పాల్గొని మాట్లాడారు. ఈ పథకం ఈనెలాఖరు నాటికి పూర్తి కానున్న నేపథ్యంలో పశువైద్య అధికారులు, సిబ్బంది నూరుశాతం నమోదుకు కృషి చేయాలన్నారు. మేలు జాతి పశువులు, ఎద్దులు, దున్నలకు రూ.30వేలు, నాటు పశువులు, దున్నలు, ఎద్దులకు రూ.15వేలు వంతున బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. మూడేళ్ల లోపు అములో ఉండే ఈ బీమాలో ప్రీమియం చెల్లింపులో దారిద్ర్య రేఖకు దిగువన గలవారు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 80శాతం, ఇతరులకు 50శాతం రాయితీ ఉంటుందన్నారు. అనంతరం గోపాల మిత్రల వారీగా బీమా పథకం ప్రగతిపై సమీక్షించారు. కార్యక్రమంలో డీడీ ఏ.రామచంద్రరావు, వైద్యులు ఎం.హరికృష్ణ, అసిస్టెంట్లు సర్జన్లు, గోపాలమిత్రలు, పశు వైద్య సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏపూరులో గడపగడపకు మన ప్రభుత్వం

పెదపాడు: మండలంలోని ఏపూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఏఎంసీ చైర్మన్, పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలుకు ప్రభుత్వం అందిస్తున్నన్న పథకాలను వివరిస్తారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

జగనన్న సురక్ష పథకం విజయవంతం చేయాలి

ఉంగుటూరు : జగనన్న సురక్ష పథకం విజయవంతం చేయాలని డీఎల్‌డీవో వెంకటరమణ అన్నారు. గురువారం గోపీనాథపట్నంలో జగనన్న సురక్షపై అవగాహన సమావేశం నిర్వహించారు. సర్పంచి పుత్సకాయల విష్ణుమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రమణ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే గుర్తించాలన్నారు. కుల, ఆదాయ ధ్రువపత్రాలతోపాటు మరికొన్ని ధ్రువపత్రాలు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది వలంటీర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాసుబాబు పరామర్శ


అడపా సూర్యారావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు : సుమారు మూడు దశాబ్దాలు ఏకగ్రీవ సర్పంచిగా పనిచేసి ఇటీవల మరణించిన దొంతవరం మాజీ సర్పంచి అడపా సూర్యారావు కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పరామర్శించారు. సూర్యారావు కుమారుడు పెద్దిరాజుకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సూర్యారావు చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. వాసుబాబు వెంట వైఎస్సార్ సీపీ నాయకులు కొరిపల్లి శ్రీను, బండారు నాగరాజు, పెనుగొండ బాలకృష్ణ, కూనారాజు, మద్దాల త్రిమూర్తులు, కాటి కిరణ్, మేడవరపు అశోక్ ఉన్నారు.

ఎంఈఓ-2గా అన్నమ్మ

దెందులూరు: దెందులూరు మండల విద్యాశాఖాధికారి-2గా అన్నమ్మ గురువారం ఎంఈఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ద్వారకాతిరుమల నుంచి బదిలీపై దెందులూరు విచ్చేశారు. జాతీయస్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లు, నగదు బహుమతి ఎంఈఓ అన్నమ్మ అందచేశారు.